సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 27 నవంబర్ 2024 పేజీలు 8

## ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించండి

- డిసెంబర్ 6 నుండి కృష్ణవేణి సంగీత నిరాజనం మ్యూజిక్ ఫెస్టివల్
- అంగరంగ వైభవంగా ఫెస్టివల్ జరుపుకుందాం
- అధికారులకు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

2



# నిధుల కొరత లేదు



పనుల నాణ్యతలో రాజీపడొద్దు

పనులు వేగవంతంగా పూర్తి చేయండి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం మేజర్ న్యూస్ : పంచాయతీ రాజ్, ఉపాధి హామీ, జలజీవన్ మిషన్, అంగన్ వాడి టాయిలెట్స్ పనులు వేగవంతం చేయాలని, పనుల నాణ్యత పట్ల రాజీపడవద్దని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ మీకోసం హాల్లో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు నియోజకవర్గ, మండల వారి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్, ఉపాధి హామీ, సి ఎస్ ఆర్ పథకాల క్రింద చేపట్టే పనులకు నిధుల కొరత లేదన్నారు. గత వారానికి జరిగిన పనుల పురోగతి కలెక్టర్ సమీక్షిస్తూ నూరు శాతం గ్రౌండింగ్ జరగాలన్నారు ముఖ్యంగా పంచాయతీరాజ్ లో గుడివాడ, గన్నవరం సబ్ డివిజన్లలో పనుల పురోగతి ఆశాజనకంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్ల గుంతలు పూడ్చే పనులు వేగవంతం చేయాలని కొత్త పనుల సాంక్షన్ పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. టెండర్ ప్రక్రియలో ఉన్న వాటిని త్వరగా పూర్తిచేసి పనులు ప్రారంభించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా చేపట్టిన అంగన్వాడీలలో టాయిలెట్ల నిర్మాణ పనులు గ్రౌండింగ్ ఆలస్యం కావడం పట్ల కలెక్టర్ మిగతా 2లో



కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల్ని ప్రోత్సహించడంపై హర్షం

## ఆద్యంతం ఆసక్తికరంగా క్రికెట్ టోర్నీ

వివరాలు 2లో




(మొదటిపేజీ తరువాయి)



# నిధుల కొరత లేదు..

అసంతృప్తి వ్యక్తం చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనులు చేపట్టుటకు సిమ్మెంటు, ఇసుక సమస్య లేదని, గ్రావెల్ కొంత సమస్య ఉందని అధికారులు తెలుపగా కలెక్టర్ గ్రావెల్ సమస్య పరిష్కరిస్తామన్నారు. సి ఎస్ ఆర్ నిధులతో కృత్తివెన్నులో రెండు కమ్యూనిటీ హాల్ నిర్మాణం మొదలు పెట్టాలన్నారు. సంక్షేమ హాస్టల్ ల మరమ్మత్ పనులు వేగవంతం చేయాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. కొత్తగా మంజూరైన పనులు మొదలు పెట్టుటకు వర్క్ ఆర్డర్స్ పెండింగ్ ఉండరాదని సూచించారు. వచ్చే వారానికి పనుల పురోగతి సాధించాల న్నారు. ఈ ఈ లు, డి ఈలు, ఏఈలు సమన్వయంతో పనిచేయాలని, పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. చేసిన పనులు కరెక్ట్ గా రికార్డు చేసి సకాలంలో బిల్స్ అప్లోడ్ చేసి, కాంట్రాక్టర్లకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేపట్టిన పనులకు అప్పటివరకు పూర్తయిన పార్ట్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లింపుల కోసం అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు చేసిన పనులన్నింటికీ బిల్స్ అప్లోడ్ కావాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు వేగంగా జరగాలి అన్నారు. సంక్రాంతి లోగా పనులన్ని పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ ఎస్.ఇ. రమణా రావు, డ్వామా పిడి శివప్రసాద్, ఆర్ అండ్ బి ఈ లోకేష్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజ్, ఏపీఎస్ డబ్ల్యు ఐడిసి. ఈఈ రాయన్న, సిపిఓ గణేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆద్యంతం ఆసక్తికరంగా క్రికెట్ టోర్నీ

### కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీడల్ని ప్రోత్సహించడంపై హర్షం



**మచిలీపట్నం మేజర్ న్యూస్:** కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతోంది. మచిలీపట్నం నోబుల్ కాలేజీ మైదానంలో ఐదో రోజు క్రికెట్ టోర్నీలో మూడు మ్యాచులు జరిగాయి. తొలి మ్యాచ్ వెంచెర్ బాయ్స్ వర్సెస్ గిలకలదిండి మధ్య జరగగా... వెంచర్ బాయ్స్ టీం 60 పరుగులు చేయగా గిలకలదిండి టీం 5.4 ఓవర్లకు 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేదించి 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. రెండో మ్యాచ్ మామ 11 వర్సెస్ క్విక్ ఎఫ్.సి. మధ్య జరగగా,మామ 11 టీం 91 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడో మ్యాచ్ డేర్ డెవిల్స్ వర్సెస్ మున్నా భాయ్ టీం మధ్య జరగగా.. డేర్ డెవిల్స్ 150 పరుగులు చేయగా.. మున్నా భాయ్ టీం 39 పరుగులకు ఆల్ అవుట్ అవడంతో డేర్ డెవిల్స్ టీం 111 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల్ని ప్రోత్సహించడంపై క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడల టీం లీడింగ్ శక్తి యువతలో పెరుగుతుందని, యువతకు అండగా నిలిచేలా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల బందరు యువత హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో మచిలీపట్నంలో స్టేడియం నిర్మిస్తామన్న మంత్రి హామీ మరింత ధైర్యం కల్పిస్తుందని యువత ఆశా భావం వ్యక్తం చేశారు.

## చల్లపల్లి గ్రామ పంచాయతీలో రాజ్యాంగ దినోత్సవం



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పివి. మాధవేంద్రరావులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు. చల్లపల్లి పోలీస్టేషన్లో ఎస్ఐ పి.సుబ్రహ్మణ్యం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించండి

### డిసెంబర్ 6 నుండి కృష్ణవేణి సంగీత నిరాజనం మ్యూజిక్ ఫెస్టివల్

### అంగరంగ వైభవంగా ఫెస్టివల్ జరుపుకుందాం

### అధికారులకు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** దుర్గా ఘాట్‌లో జరిగే కృష్ణవేణి సంగీత నీరాజనం మ్యూజిక్ ఫెస్టివల్‌లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు ఇచ్చారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ సౌజన్యంతో, కృష్ణవేణి సంగీత నీరాజనం మ్యూజిక్ ఫెస్టివల్ ను డిసెంబర్ 6 నుండి 8, 2024 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, మంగళవారం ఉదయం దుర్గా ఘాట్‌లో జరిగే మ్యూజిక్ ఫెస్టివల్ ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కర్నాటిక్ సంగీతంతో, కృష్ణవేణి సంగీత నీరాజనం మ్యూజిక్ ఫెస్టివల్ తుమ్మలపల్లి కళాక్షేత్రం, దుర్గాఘాట్, దుర్గమ్మ ఆలయంలో జరిగే ప్రదేశాలలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని, అందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ఆలయ, టూరిజం అధికారుల సమన్వయంతో మ్యూజిక్ ఫెస్టివల్ను అంగరంగ వైభవంగా జరిపించేందుకు సహకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ 1 రమ్య కీర్తన, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.




## కార్మిక, కర్షక ఉమ్మడి నిరసనకు సంఘీభావంగా

## ఐసీఈయూ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సంయుక్తంగా వివిధ డిమాండ్లపై ఢిల్లీలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మద్దతుగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు మంగళవారం మచిలీపట్నం నందు కొవ్వొత్తులతో సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఉద్దేశించి ఐసిఇయు ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఈరోజు కార్మిక, కర్షకులు వివిధ ఉమ్మడి డిమాండ్స్ మీద నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నాయిని పేర్కొన్నారు. చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిన కనీస మద్దతు ధరను అన్ని పంటలకు కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికులకు సామాజిక భద్రత వ్యవసాయ కార్మికులకు ఋణమాఫీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను నిలువరించాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని, ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. విద్య, వైద్యం అందరికీ అందుబాటులోనికి తేవాలని డిమాండ్ చేసారు.ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ చట్ట సవరణలను విరమించుకోవాలని, జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని బలోపేతం చేయాలని, బీమా ప్రీమియంపై జీఎస్టీను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, డి. వాసు, ఎల్. రాజశేఖర్,యు. రామాంజనేయులు, వై. స్వామినాథ్, ఎ. శ్రీనివాస రావు, బండి శ్రీనివాస్, ఎస్.వి. రత్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల వైసీపీ పాలనతో అభివృద్ధి ఊసే లేదు

### కూటమి అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే ఎన్నో అభివృద్ధి

### నందిగామ పురపాలక సంఘానికి రూ. 4.71 కోట్ల 15 వ ఆర్థిక సంఘ నిధులు

### ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, నవంబర్ 26, మేజర్ న్యూస్:** పురపాలక సంఘానికి రూ. 4.71 కోట్ల 15 వ ఆర్థిక సంఘ నిధులతో అభివృద్ధి పనులు మంజూరైనట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మంగళవారం ఉదయం కాకాని నగర్ కార్యాలయంలో రెవిన్యూ, గ్రామీణ నీటిపారుదల, రహదారులు, భవన నిర్మాణ శాఖ అధికారులు, కూటమి నేతలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, నందిగామ పురపాలక సంఘ పరిధిలో మంచి నీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపముల సేవలు మెరుగుపరుచు నిమిత్తము, సీసీ రోడ్ల నిర్మాణమునకు 15 వ ఆర్థిక సంఘ నిధుల ద్వారా రూ.4.71 కోట్ల రూపాయలను నందిగామ పురపాలక సంఘానికి మంజూరు చేయడం జరిగినదన్నారు. మంచినీటి సరఫరా నిమిత్తము రూ.1.39కోట్ల, వీధి దీపముల నిర్వహణ, బకాయిల నిమిత్తము రూ.46.81 లక్షలు,పారిశుద్ధ్యము కొంపోస్ట్ యార్డు నిర్వాహణ నిమిత్తము రూ. 1.39 కోట్లు,రోడ్ల నిర్మాణ నిమిత్తము రూ. 1.3 కోట్లు ఈ పనులకు పరిపాలన పరమైన అనుమతులు 25 నవంబర్ తేదీన మంజూరు చేసినట్లు చెప్పారు. జనవరి-2025 మాసంతము నాటికి అన్నీ పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అంధించడానినకి మా ప్రభుత్వం ఎప్పుడు సిద్దంగా ఉంటుందని తెలిపారు. ఐదు నెలల కాలములోనే అభివృద్ధి కార్యక్రమలకు శ్రీకారం చుడుతున్నాం, రాబోయే రోజులలో ఎక్కువ అభివృద్ధి కార్యక్రమలు చేపట్టుటకు ప్రణాళికలు తయారు చేసి ఆ పనులు కూడా పూర్తి అయ్యే విధముగా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** స్థానిక మండలంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నందు ఉల్లాస్ అక్షరాస్యత (వయోజన విద్య ) ప్రోగ్రాం పై మండల స్థాయిలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం వెలుగు ఏపీఎం బొలగాని రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి టికెవి రమణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాని ఎంపీడీవో మాట్లాడుతూ 2025 నాటికి 100% అక్షరాస్యత సాధించాలని, దీనిలో భాగంగా మహిళలకు ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ అక్షరాస్యత, క్రీయాత్మక అక్షరాస్యత మహిళలకు ఈ వందరోజుల కార్యక్రమంలో నేర్పుతామని, వందరోజుల శిక్షణ పూర్తయిన తర్వాత పరీక్షలు నిర్వహించి వారికి సర్టిఫికెట్లు ఇవ్వటం జరుగుతుందని, వాలంటీర్ టీచర్స్ కూడా జిల్లా కలెక్టరు చేత సర్టిఫికెట్లు ఇప్పించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం వాలంటరీ టీచర్స్, లెర్నర్స్ కు సంబంధించినటువంటి ట్రైనింగ్ మెటీరియల్ బుక్స్ అక్షర వెలుగు మార్గదర్శిని, అక్షర వెలుగు సంక్షిప్త వాచకం ఆవిష్కరించి అతిధులకు అందజేశారు.

ఏ పి యం బొలగాని రామకృష్ణ మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలంలో 40 వివో లలో 40 సెంటర్స్ ద్వారా, ఒక్కొక్క సెంటర్లో ఒక్కొక్క టీచర్ కి ఒక పదిమంది లేర్నర్స్ ( నిరక్షరాస్యులు )చొప్పున మొత్తం 410 మంది లెర్నర్స్ ని డిఆర్డిఏ వెలుగు మండల సమైక్య ద్వారా గుర్తించడం జరిగిందని, వారికి 40 మంది ట్రైనర్స్ వి ఓ ఏ ల ద్వారా మార్చి 2024 వరకు చదువు చేప్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందించదగిన విషయమని అన్నారు , వాలంటరీ టీచర్ ఎలా ఉండాలి? ఏ విధంగా బోధించాలి, అభ్యసకులతో ఏవిధంగా మలుచుకోవాలి అన్న విషయాలు పై శిక్షణ ఇచ్చారు. తిరువూరు డివిజన్ వయోజన విద్య ఏపీవో ఎం. సింగన్న మాట్లాడుతూ కుటుంబం ఇరుగుపొరుగు, పరిశుభ్రత, ఆరోగ్యం, ఎన్నికలు, మా ఇంటి మహాలక్ష్మి, మహిళలకు ఉండే చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి పి ప్రభాకర్ , సీసీ లు.సుందరమ్మ, సిబ్బంది రమాదేవి, సురేశ్, అన్ని గ్రామాల ఈ ఓ ఏ లు తదితరులు పాల్గొనటం జరిగింది.

# ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా కీర్తి సురేష్



**విజయవాడ, 26 నవంబర్, మేజర్ న్యూస్ :** బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్‌లో అగ్రగామి, వంటనూనెల్లో అత్యుత్తమ ఎంపిక అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి కీర్తి సురేష్‌ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. ఆమె అద్భుతమైన నటనతో దక్షిణ భారతదేశపు ప్రేక్షకులతో లోతైన అనుబంధాన్ని కలిగివుంది, భారతీయ గృహాలకు నాణ్యత, పోషణ, రుచిని మిళితం చేసే విశ్వసనీయ వంట నూనెను అందించడానికి ఫియోనా యొక్క మిషన్‌కు కీర్తి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దాని అధునాతన విటోప్రొటెక్ట్ ఫార్ములాతో ప్రత్యేకంగా నిలుస్తుంది, సాధారణ పొద్దుతిరుగుడు నూనెలతో పోలిస్తే ఆహారంలో 50% వరకు ఎక్కువ విటమిన్ బదిలీని అనుమతిస్తుంది. భోజనం యొక్క పోషక విలువలను పెంచడానికి జాగ్రత్తగా రూపొందించబడింది, ఈ వినూత్న సూత్రీకరణ రోజువారీ వంటకాలు రుచికరమైనవి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైనవిగా కూడా ఉంటాయి. ఫియోనా కుటుంబంలో చేరినందుకు తన గర్వాన్ని వ్యక్తం చేస్తూ, నటి కీర్తి సురేష్ ఇలా అన్నారు, "మెరుగైన జీవనశైలి ఎంపికలను విశ్వసించే బ్రాండ్ అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ యొక్క ముఖంగా నేను థ్రిల్ అయ్యాను. ఫియోనా యొక్క విటోప్రొటెక్ట్ ఫార్ములా పోషకాహారం, రుచి రెండింటినీ నిర్ధారించడం ద్వారా రోజువారీ వంట కోసం ఉత్తమ ఎంపికగా చేస్తుంది. ఫియోనాతో ఈ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను" ఈ భాగస్వామ్యం గురించి తన ఉత్సాహాన్ని పంచుకుంటూ, మిస్టర్. వినయ్ శ్రీవాస్తవ, వైస్ ప్రెసిడెంట్ & బిజినెస్ హెడ్, బీ2బీ, బంగే ఇండియా ఇలా అన్నారు, "ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా కీర్తి సురేష్‌ని స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. కీర్తి యొక్క విలువలు, ఆరోగ్యకరమైన జీవనం పట్ల అంకితభావం భారతీయ గృహాలకు పోషకాహారం, నాణ్యమైన వంట పరిష్కారాలను అందించే ఫియోనా యొక్క మిషన్‌తో సజావుగా సరిపోతాయి. భారతదేశం అంతటా ఆరోగ్యం, అధిక-నాణ్యత గల వంటనూనెల కోసం ఫియోనాను అత్యుత్తమ ఎంపికగా మార్చాలనే మా లక్ష్యం ప్రేక్షకులతో ఆమెకు గల సంబంధాల ద్వారా మరింత ముందుకు సాగుతుంది."



## ఇసుక ర్యాంపు నిలిపివేయాలని గ్రామస్తుల నిరసన

**నందిగామ, నవంబర్ 26, మేజర్ న్యూస్:** చందర్లపాడు మండలం కాసరబాద గ్రామంలో టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని ఇసుక టిప్పర్ ఢీకొన్నది.ఓవర్ లోడుతో ఇసుక లారీ ఎక్సెల్ వాహనాన్ని ఢీకొన్న ఘటనలో గ్రామానికి చెందిన నంద్యాలరామిరెడ్డి(46) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు విజయవాడ హాస్పిటల్ కి తరలించారు.

ఇసుక రీచ్ నిలిపివేయాలని ధర్నా గ్రామస్తులు ధర్నా చేశారు.రాత్రి పగలు తేడా లేకుండా ఇష్టానుసారం ఇసుక తవ్వకాలు జరిపి ఇసుక రవాణా చేస్తున్న అధికారులు కన్నెత్తి చూడటం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఘనంగా బాబా వారి జన్మదినోత్సవ వేడుకలు

**ఏ.కొండూరు, నవంబర్ 25. మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న ఆధ్యాత్మిక శిఖరం అలుపెరగని అన్నదాత సమర్థ సూఫీ మహనీయుల గురుదేవులు హజ్రత్ సూఫీఖాజా మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరిబొగ్గది బాబా చీమలపాడు మహాత్ముల 88వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్థాన అతయే బాగే సర్కార్ తాజుల్ అవులియా (ఏ ఏ బి ఎస్ టి ఏ) దర్బార్ జంపని గ్రామంలో బాబా వారి ప్రియ శిష్యులు సూఫీ ఖ్వాజా అతామొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషా ఖదరి అతా నిజాం బాబా వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ అలుపెరగని అన్నదాత స్ఫూర్తి ప్రదాత ప్రసాదించిన మహా దివ్యా అన్న ప్రసాద వితరణ, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది అన్నారు. ఈ శిబిరంలో రాష్ట్ర నలమూలాల నుండి వచ్చిన బాబా భక్తులకు, పేద ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు, ఉచిత గుండెకు సంబంధించిన పరీక్షలు షుగర్, బిపి, జనరల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా గుండె నొప్పి వచ్చిన సందర్భంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ డీకే గుప్తా న్యూఢిల్లీ, డాక్టర్ బి వి నారాయణ రెడ్డి గుంటూరు వారు సూచించిన అత్యవసర హార్ట్ మెడిసిన్ మందుల కిట్లను పదివేల కుటుంబాలకు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారులు జనాబ్ అహ్మద్ షరీఫ్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గుండెపోటు స్తంభవించినప్పుడు తొలి గంటలోనే అత్యవసరంగా వాడాల్సిన కిట్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కంటికి సంబంధించిన ఉచిత కంటి పరీక్షలు, మందులను వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కె శ్రావణ్ కుమార్, జి శ్రీధర్, పి కిషోర్, పి జిలాని రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ, జంపని గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ మొహమ్మద్ హనీఫ్ పలువురు పాల్గొన్నారు.



# సమాజ హితమే జర్నలిస్టుల ప్రధాన లక్ష్యం కావాలి

**మీడియా సోదరుల సంక్షేమం కోసం కృషిచేస్తా**

**ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడి**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సమాజ హితమే జర్నలిస్టుల ప్రధాన లక్ష్యం కావాలని, మీడియా సోదరుల సంక్షేమం కోసం కృషి చేస్తానని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీఎంపిఏ) మైలవరం నియోజకవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగాపాత్రికేయుల సేవలు ఎనలేనివన్నారు. జర్నలిస్టులు మీడియా రంగం విలువలను రక్షించాలన్నారు. గౌరవాన్ని మరింత పెంచాలన్నారు. పత్రికా రంగం కాలక్రమంలో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాగా రూపాంతరం చెందిం దన్నారు. మీడియాలో పెద ధోరణిని జర్నలిస్టుల యూనియన్లు నియంత్రిం చాలన్నారు. ఎంతో మంది పాత్రికేయులు అంకిత భావంతో పనిచేస్తున్నారని అభినందించారు. అన్ని రంగాల్లోను, అన్ని వర్గాలవారిని, చైతన్యపరుస్తూ ఉన్న పాత్రికేయులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. నిజాన్ని నిర్భయంగా చాటి చెప్పే మీడియా సోదరులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. మైలవరం నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు అందరం సమన్వయంతో ఐకమత్యంగా పనిచేద్దామని సూచించారు. మైలవరం నియోజకవర్గ ఏపీఎంపీఏ నూతన కమిటీని అభినందించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని ఏపీఎంపిఏ ప్రతినిధులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు, పాత్రికేయ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## లాజిస్టిక్స్ సప్లై చైన్ మానిటైజేషన్‌లో.. ఈకార్ట్ గణనీయమైన వృద్ధి

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ సప్లై చైన్ కంపెనీలలో ఒకటైన ఈకార్ట్, దాని అధునాతన సాంకేతికత కార్యాచరణ నైపుణ్యంతో లాజిస్టిక్స్ రంగాన్ని మారుస్తూనే ఉందని ఆ సంస్థ బిజినెస్ ఆఫీసర్ మణిభూషణ్ తెలిపారు. ఈకార్ట్ తమ కార్యకలాపాలను విస్తరిస్తోందని, దాని సరఫరా చైన్‌ను మానిటైజ్ చేయడానికి దాని ప్రయత్నాలు గత మూడు సంవత్సరాలలో 8 రెట్ల వృద్ధికి దారితీశాయన్నారు. బ్రాండ్లు రిటైలర్లు తమ సరఫరా గొలుసు అవసరాల కోసం ఈకార్ట్ యొక్క లాజిస్టిక్స్ సామర్థ్యాలను ఉపయోగించి వినియోగదారుల డిమాండ్ ను తీర్చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. రోజువారీ 6 మిలియన్లకు పైగా సరుకుల బట్వాడా సామర్థ్యంతో, ఈకార్ట్ యొక్క చివరి మైలు నెట్వర్క్ 98 శాతం భారతీయ పోస్టల్ కోడ్లను చేరుకుందన్నారు. దీనికి 50 కి పైగా మిలియన్ క్యూబిక్ అడుగుల గిడ్డంగులు 7,000 ట్రక్కుల సముదాయం మద్దతు అందిస్తుందన్నారు. డెలివరీలలో 30 శాతం పెరుగుదలను, భారతదేశంలో ఇకామర్స్ బ్రాండ్ల జోనల్ కవరేజీలో 40 శాతం విస్తరణను సాధ్యం చేశాయన్నారు. ఈకార్ట్ ఇటీవలి పండుగల సీజన్లో స్నాప్ డీల్, రోపోసో, లిబాస్, నాప్టోల్, సన్స్‌ఫ్రాస్ హోమ్ సెంటర్ వంటి అనేక పెద్ద బ్రాండ్లు, వ్యాపారాలకు కీలకమైన లాజిస్టిక్స్ భాగస్వామిగా ఉందని చెప్పారు. ఈకార్ట్ యొక్క మానిటైజేషన్ ప్రయత్నాలు దాని క్లయింట్ బేస్ 10 రెట్లు విస్తరించడానికి దారితీశాయని, ఈ- కార్ట్ దాని ప్రధాన ఇ-కామర్స్ సేవలకు మించి విస్తరించిందని, బ్యాంకులు నాన్-బ్యాంకింగ్ సంస్థలు వంటి ఆర్థిక సంస్థలు రెండింటికీ సమగ్ర డాక్యుమెంట్ డెలివరీ సొల్యూషన్లను అందించడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

## యువసంగం కోసం యూపీకి ఏపీ విద్యార్థులు



**విజయవాడ మేజర్ న్యూస్ :**యువ సంగం 2024 కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి ఎంపికైన 42 మంది విద్యార్థుల బృందం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నుండి ఉత్తరప్రదేశ్‌కు 10 రోజుల సాంస్కృతిక మార్పిడి యాత్రను ప్రారంభించింది. ఈ కార్యక్రమం, "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" లక్ష్యంకు అనుగుణంగా, భారతదేశ యువతలో సాంస్కృతిక ఐక్యత, సహకారాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. యువ సంగం 2024 అనేది భారతదేశంలోని వివిధ రాష్ట్రాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమం క్రింద చేపట్టిన ఒక కార్యక్రమం. జాతీయ ఐక్యత, అవగాహన యొక్క భావాన్ని పెంపొందించడం ద్వారా యువకులు పరస్పరం సంభాషించడానికి, నేర్చుకోవడానికి ఈ కార్యక్రమం అవకాశాలను అందిస్తుందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ మధ్య ప్రత్యేకమైన సాంస్కృతిక మార్పిడిని సులభతరం చేస్తుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందించడానికి విద్యార్థులు తమ స్థానిక సంస్కృతులను "ఎగుమతి" చేయమని ప్రోత్సహించబడతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ శ్రీకొండ (డైరెక్టర్), కెవిఉమామహేశ్వరరావు (రిజిస్ట్రార్), డాక్టర్ వెంకట కృష్ణ కుమార్ సాధు (డీన్ స్టూడెంట్స్ అఫైర్స్) & డాక్టర్ భగవత్ జయేష్ కుమార్ మహేశ్‌కుమార్(యువసంగం 2024 సమన్వయకర్త) పాల్గొన్నారు.

## ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ఎమ్మెల్యే వసంత సమీక్ష



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** గ్రామీణ నీటి సరఫరా విభాగం, పారిశుద్ధ్య నిర్వహణ శాఖ (ఆర్.డబ్ల్యూ.ఎస్ అండ్ శానిటేషన్) అధికారులతో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఈ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా తగు చర్యలు చేపట్టాల న్నారు. ఫ్లోరైడ్ రహిత స్వచ్ఛమైన కృష్ణాజలాలను మారుమూల గ్రామాలకు సైతం సవ్యంగా సరఫరా చేయాలని ఆదేశించారు. గొల్లపూడికి తాగునీటిని సరఫరా చేసే పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కవులూరు, కట్టుబడిపాలెం, పైదూరుపాడు గ్రామాలకు తాగునీటి పంపిణీని మెరుగు పరచాలని ఆదేశించారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పామర్రు వైసీపీ కార్యాలయంలో..



**పామర్రు నవంబర్ 26 మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని పామర్రులోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పామర్రు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యురాలు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో...



**చందర్లపాడు, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** 75 వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోట వీరబాబు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, రాజ్యాంగ దినోత్సవ యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ బొందల రామకృష్ణ, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు సైదా, గుడిమెట్ల ఎత్తిపోతల పథకం అధ్యక్షులు మన్నెం సాంబశివరావు, కాపు నాయకులు సీతంశెట్టి రామారావు, మన్నెం వేణు ప్రసాద్, గాలి రాంబాబు పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ స్కూల్లో..



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్ లో 75వ భారత రాజ్యంగ వేడుకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సాబుజాన్, ప్రిన్సిపాల్ ఝూన్సీ సాబు పాల్గొన్నారు. సాబుజాన్ మాట్లాడుతూ రాజ్యాంగం అనగా ప్రభుత్వ యొక్క విధానం ఈ రాజ్యాంగంలో చట్టాలు ప్రభుత్వం నడుచుకునే విధానాలు ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ పరమైన విధులు విధానాలు పొందుపరచబడి ఉంటాయి. ప్రతి దేశానికి ప్రభుత్వం అనేది సర్వసాధారణమని ప్రతి ప్రభుత్వానికి రాజ్యాంగం అనేది ముఖ్యమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## వ్యాసరచన, డిబేట్ పోటీలు



**కంచికచర్ల నవంబర్ 26 మేజర్ న్యూస్ :** విద్యార్థులకు వ్యాసరచన డిబేట్ పోటీలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని ఎండిఓ లక్ష్మీ కుమారి పేర్కొన్నారు. మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించారు. ఎండిఓ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీ పరీక్షల్లో పాల్గొని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలిచిన వారికి మండల ప్రజాపరిషత్ తరఫున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హఫీజ్ షేక్ అహ్మద్,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడివాడ టీడీపీకి కార్యాలయంలో 75వ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నందివాడ,మేజర్ న్యూస్:** బడుగు బలహీన..అణగారిన వర్గాలతో పాటుగా అగ్రకులాలల్లోని పేదలకు సైతం నేటి సమాజంలో నిజమైన దేవుడుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిలిచి ఉంటారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయం ప్రజా వేదికలో 75వ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ కరదీపికను చేత పట్టుకుని ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అనేక చోట్ల అస్థిరత జరుగుతున్న నేటి సమయంలో... భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారత దేశం స్థిరంగా ముందుకు సాగుతుందంటే అందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలితమేనన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగ, రాజ్యాంగ హక్కులను ప్రజలందరికీ సమానంగా అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, అంబేద్కర్ కలగన్న భారతావని రూపకల్పనలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు బస్కాకర రావు, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, నందివాడ మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టీడీపీ నాయకులు వసంతవాడ దుర్గారావు, అల్లాడ శ్రీనివాస్, గోపాలకృష్ణ, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కోనయపాలెం జడ్పీహెచ్లో భారత రాజ్యాంగ దినోత్సవం

**నందిగామ, నవంబర్ 26, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాయపాలెంలో విద్యార్థులచే మాక్ అసెంబ్లీ, క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు నాగినేని లీలారాణి తండ్రి నాగినేని శ్రీనివాస రావు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయడమైనది. విద్యార్థులకు బహుమతి పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డివియల్ నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు నివాళి



**కోడూరు మేజర్ న్యూస్ :** 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కోడూరు పోలీస్ స్టేషన్ వద్ద సబ్ ఇన్స్పెక్టర్ మణికంఠ, స్టేషన్ సిబ్బందితో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి గౌరవ వందనం చేసారు. అనంతరం రాజ్యాంగ పీఠిక చదివారు. భారత రాజ్యాంగ న్యాయ చట్టాలను అనుసరించి పౌరుల శాంతి భద్రతల పట్ల అప్రమత్తంగా తమ విధులు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆర్టీ యాక్ట్ కృష్ణాజిల్లా నేత కొండవీటి రామకృష్ణ పోలీసులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి పౌరుడు ప్రాథమిక హక్కులను కాపాడాలి




**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో 75 వ రాజ్యాంగ దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. సమన్వయ కర్త డా. డి. సుధారాణి మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క విశిష్టతను, రచించిన డా.బి. ఆర్. అంబేద్కర్ కృషి ని గురించి క్లుప్తంగా వివరిస్తూ, రాజ్యాంగ ప్రవేశికను చదివి వినిపించి అందరి చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతీ పౌరుడు హక్కులను కాపాడుతూ, ధర్మాన్ని పరిరక్షించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కేవికే బోధన, భోదనేతర, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గన్నవరం క్యాంప్ కార్యాలయంలో..





**గన్నవరం, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గన్నవరం క్యాంప్ కార్యాలయంలో భారత రాజ్యాంగ 75వ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గన్నవరం ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు డా.బి..ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రాజ్యంగాన్ని అందరికీ ఆమోద యోగ్యంగా రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం గన్నవరం క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. కొన్ని సమస్యలకు అప్పటికప్పుడు పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారానికే కూట మి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ పరమావధి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారం లో రెండు రోజులు గన్నవరం క్యాంప్ కార్యాలయంలో, రెండు రోజులు విజయ వాడ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని వారంలో 7 రోజులు తన వ్యక్తిగత సిబ్బంది ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.

## తులసి సీడ్స్ వారి తులసి 45 బిజీ2 పత్తి క్షేత్ర ప్రదర్శన




**కంచికచర్ల నవంబర్ 26 మేజర్ న్యూస్ :** తులసి 45 బిజీ 2రకం పత్తి విత్తనాలు వాతావరణంలో ప్రతికూల పరిస్థితులను సైతం తట్టుకోవడంతో పాటు గులాబీ రంగు పురుగును సమర్థవంతంగా ఎదుర్కొని అధిక దిగుబడిని ఇస్తుందని తులసి సీడ్స్ కంపెనీ జోనల్ మేనేజర్ మౌలానా రఫీ పేర్కొన్నారు.మంగళవారం కంచికచర్ల వీరులుపాడు రైతులతో పత్తి పొలంలో క్షేత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు రెండు మండలాల నుండి సుమారు 600 మంది రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన రైతు రామిశెట్టి శేషగిరి తన పొలంలో తులసి సీడ్స్ వారి తులసి 45 బిజీ 2 రకం విత్తనాలు గత మూడు సంవత్సరాల నుంచి సాగు చేస్తున్నానన్నారు.ఈ ఏడాది కూడా రెండు ఎకరాల్లో ఇదే రకం విత్తనాలు వేసినట్లు తెలిపారు.ఈ విత్తనాలు అధిక వర్షాలను సైతం తట్టుకొని ఎకరానికి 18 నుంచి20క్వింటాల వరకు దిగుబడి ఇచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ఆర్ఎమ్ వీరెళ్ల చంద్రశేఖర్, కంచికచర్ల, వీరులపాడు, నందిగామ, చందర్లపాడు మండలాల డిస్ట్రిబ్యూటర్లు,కంపెనీ సేల్స్ ఆఫీసర్ మార్కండేయులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం కలెక్టరేట్లో మీకోసం మీటింగ్ హాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో భారత రాజ్యాంగ పీఠిక కలెక్టర్ చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాం



గాన్ని ఆమోదించిన సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలను గౌరవించడం, గుర్తించడం, రాజ్యాంగాన్ని ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం నవం బర్ 26న సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) గా జరుపుకుంటామని తెలిపారు. భారతదేశం ఒక సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా, రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుండి ప్రతి ఏడాది నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డ్వామా పిడి శివ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, సి పి ఓ గణేష్ కృష్ణ, కలెక్టరేట్ ఏవో, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ దేశం ఆస్తి..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బాబాసాహెబ్ డా.బిఆర్ అంబేడ్కర్ అందరివాడని, ఆయన దేశం ఆస్తి అని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పలు ప్రాంతాలు, భాషలు, మతాలు, కులాలుతో ముడిపడి ఉన్న భారత సమాజం 75 ఏళ్లుగా ఒక్కతాటి పై వుందంటే దానికి కారణం డా. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ఘనత అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. స్వరూపా, డా. రవి డా. శేషారెడ్డి, డా.కవిత, డా.శాంతి కృపా పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత డా. బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## గొల్లపూడిలోని ఎమ్మెల్యే వసంత కార్యాలయంలో




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో 75 వసంతాల రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం రాజ్యాంగ విలువలకు అనుగుణంగా ఏపీలో పాలన కొనసాగిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ ఫరిడవిల్లుతోందని పేర్కొన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో..



**జి కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరంలో విఘ్నేశ్వర హోటల్ సెంటర్లో ఏర్పాటు చేసి ఉన్న అంబేద్కర్ విగ్రహానికి భారత రాజ్యాంగ 75వ వసంతోత్సవం సందర్భంగా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదే శం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

**ఏ.కొండూరు, నవంబర్ 25, మేజర్ న్యూస్:** మండలంలోని రామచంద్రాపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం, సాంఘిక శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంఘిక శాస్త్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. చంద్రయాన్ త్రి,అగ్నిపర్వతం, అనలాగ్ స్పేస్ మిషన్, ఆమ్ల వర్షాలు, సూర్య కుటుంబం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, పర్యావరణ పరిరక్షణ, సౌర విద్యుత్ డ్రిప్ ఇరిగేషన్ మొదలైనవి వర్కింగ్ మోడల్స్ చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి ఎంతో ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు సాయి బాబు అన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో వంటేరు రామారావు, ఎం చంటి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్లో మంగళవారం ఉదయం జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలను కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి చంద్రశేఖర్ ఘనంగా నిర్వహించారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ ప్రవేశిక ను చదివించారు. ఈ వేడుకలలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, అకౌంట్స్ ఎగ్జామినర్ చక్రవర్తి, సూపరింటెండింగ్ ఇంజనీర్ ( ప్రాజెక్ట్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, జి సామ్రాజ్యం, మేనేజర్ ఎ యు బి శర్మ, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ రజియా షబ్బీనా, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగరావేసి వందన సమర్పణ చేసిన టీడీపీ నాయకులు, అధికారులు



**మచిలీపట్నంమేజర్ న్యూస్ :** బందరు మండలం అరిసేపల్లి గ్రామంలో నిర్వహించిన భారత రాజ్యంగ దినోత్సవం కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షులు కుంచే నాని, క్లస్టర్ ఇంచార్జులు లంకే శేషగిరి, తలారి సోమశేఖర్, జాయింట్ కమిషనర్ జె.సునీత, డ్వామా పీడీ శివ ప్రసాద్, యం డి ఓ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు అయినా సందర్భంగా జాతీయ జెండాను ఎగరావేసి వందన సమర్పణ చేసారు. ఈ కార్యక్రమంలో అమ్మిరెడ్డి శివయ్య, చండిక పాండురంగరావు, కృష్ణా, ఉపేంద్ర,లంకే హరి,పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, నవంబర్ 26, మేజర్ న్యూస్:** 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సాధారణ పరిపాలనా శాఖ ఆదేశాలిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తారు. కాకాని నగర్ కార్యాలయంలో స్థానిక కూటమి నేతలతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు, జనవరి 26ను జరుపుకుంటున్నామని, అయితే రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును కూడా పాటించాలని అన్నారు. చిన్న పిల్లలకు కూడా రాజ్యాంగం పట్ల అవగాహన రావాలని.. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు అందరం దేవుడిని ప్రార్థిస్తామని అయితే రాజ్యాంగాన్ని గౌరవించాలని విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంతోనే అందరికి సమానత్వం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండల పరిషత్ కార్యాలయంలో, జి. కొండూరు పంచాయతీ కార్యాలయంలో, జి. కొండూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో జి. కొండూరు మండల పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూ రాజ్యాంగంతోనే అందరికి సమానత్వపు హక్కు వచ్చిందని,అందరికి సమానమైన హక్కులు ఉన్నాయి అంటే కారణం భారత రాజ్యాంగం అని, కుల, మత వివక్షతలు లేకుండా సమాజంలో అందరికి సమానమైన హక్కులు ఉన్నాయి అంటే డా. బి ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఏనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ నాయక్, జి. కొండూరు గ్రామ సర్పంచ్ మండల అరుణ, పిఓపిఆర్డి ఏపీవో ప్రమీల పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వర రావు,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నేడు 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించబడిన నవంబర్ 26 వ తేదీని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మనం రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ఇది ప్రజల హక్కులను పరిరక్షించేందుకు, సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను అమలులోకి తెచ్చేందుకు మార్గదర్శకంగా నిలుస్తోంది. రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మానవ సమానత్వానికి, సామాజిక న్యాయానికి చేసిన కృషి అపారమైనది. రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయడం, దాని విలువలను గౌరవించడం ప్రతి పౌరుని ముఖ్య బాధ్యత. మనం ఒక సమగ్ర సమాజాన్ని నిర్మించడానికి రాజ్యాంగంలోని మార్గదర్శకాలను అనుసరించాలి, అని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ రోజు ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేయడానికి, అది ప్రజల హక్కులను ఎలా పరిరక్షించగలదో, సమాజంలోని అన్ని వర్గాలకు ఎలా న్యాయం చేస్తుందో స్పష్టంగా తెలియజేయాలి. రాజ్యాంగం ద్వారా మనం పొందిన హక్కులను గౌరవిస్తూ, నిరంతరం మన విధులను నిర్వర్తించాలి." అని ఎస్పీ అన్నారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయములో అధికారులు, సిబ్బందితో ఎస్పీ రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ అర్చకులకు నూతన వస్త్రాల బహుకరణ



పామర్రు నవంబర్ 26 మేజర్ న్యూస్ : పామర్రు మండలం ఉండ్రపూడి అడ్డ రోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో పనిచేస్తున్న అర్చకులకు దాతలు నూతన వస్త్రాలను బహుకరించారు. ఉండ్రపూడి గ్రామానికి చెందిన పూర్వపు వీఆర్వో మండపాక కాశీ వరప్రసాదరావు – వీర చంద్ర లక్ష్మీ కుమారి దంపతులు అర్చకులకు, అలాగే అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి నూతన వస్త్రాలను అందించారు. కాశీవర్ ప్రసాద్ రావు కుమారుడు చంద్రశేఖర్ – దుర్గా స్రవంతి దంపతులు అమెరికాలో నివసిస్తుండటంతో వారి తరఫున సుమారు 5,000 రూపాయల విలువగల వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన



పామర్రు నవంబర్26 మేజర్ న్యూస్ : పామర్రు టౌన్ లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో పలువురు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, నియోజకవర్గ పరిధిలోని బీసీ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ లతోపాటు పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం తరపున అతిధులను ఘనంగా సత్కరించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## రామినేని రాజాకి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పరామర్శ.



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామినేని రాజశేఖర్ (రాజా)ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు మంగళవారం పరామర్శించారు. ఇటీవల రాజా కంటికి సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు మంగళవారం మధ్యాహ్నం ఇబ్రహీంపట్నంలోని వారి నివాసానికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో 'మహిత' ప్రతిభ




మచిలీపట్నం మేజర్ న్యూస్ : విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి 7వ మార్షల్ ఆర్ట్స్ (ఎస్క్యూఏవై) ఛాంపియన్ షిప్– 2024 సబ్ జూనియర్ విభాగంలో చల్లపల్లి చైతన్య పాఠశాలకు చెందిన 'కొడాలి మహిత' అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించింది. సిల్వర్ మెడల్ అందుకుంది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఘంటసాల మండలం కొడాలి విజయకుమార్ కుమార్తె మహితను చైతన్య స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, స్వగ్రామం ఘంటసాల మండలం తాడేపల్లిలోని గ్రామ పెద్దలు మంగళవారం అభినందించారు.

# ప్రత్యామ్నాయం చూపి.. మాకు న్యాయం చేయండి...

## ట్రస్ట్ ద్వారా ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాం...

### బసవతారక అభ్యుదయ మహిళా మండలి అధ్యక్షులు జానకి



విజయవాడ మేజర్ న్యూస్: ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్న ట్రస్ట్ స్థలాన్ని ఖాళీ చేయించాలని చూస్తున్నారని, తమకు న్యాయం చేకూర్చాలని బసవతారక అభ్యుదయ మహిళా మండలి అధ్యక్షులు జానకి దేవి అన్నారు. గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం బసవతారక అభ్యుదయ మహిళా మండలి అధ్యక్షులు జానకి దేవి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రామవరప్పాడు కాలువ కట్టమీద 5 సెంట్లు భూమి అడ్డగిరి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఈ ట్రస్ట్‌కి ఇచ్చారని, ఈ భూమిని మొదట ప్రెసిడెంట్ శ్యామలాదేవి, మరికొందరు కలిసి మంగతాయారు అనే మహిళకు అమ్మారన్నారు.. రామవరప్పాడు మాజీ సర్పంచ్ వంగూరు శివ సత్యనారాయణ, మంగతాయారుకు 2.5 సెంట్లు, మహిళా మండలి ట్రస్టుకు 2.5 సెంట్లు, రెండు భాగాలు చేసి ఇచ్చారని, 2.5 సెంట్ల భూమి బసవతారక మహిళ మండలి నిర్మాణ భవనం కొరకు కొల్ల ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ రామవరపాడు ఈ స్థలానికి శంకుస్థాపన చేశారన్నారు.. ఇప్పుడు సబ్బుల సూర్యనారాయణ రెడ్డి అనే వ్యక్తి ఈ స్థలాన్ని ఆక్రమించి మహిళా మండలి సంస్థ కోసం షెడ్డు వేశారని, ఆయన అభియోగం చేస్తూ హైకోర్టుని ఆశ్రయించాడన్నారు. హైకోర్టు మహిళా మండలి షెడ్డును కూలగొట్టమని ఆర్డర్ ఇచ్చిందని, తాము హైకోర్టును ఆశ్రయించగ, కట్టమీద ఉన్న మిగిలిన ఇళ్లకు కూడా నోటీసులు ఇవ్వమని పంచాయితీ ఈవోకి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈఓ అందరికీ నోటీసులు ఇస్తే రాజకీయంగా సమస్య అవుతుందని, మాకు కూడా సమస్య అవుతుంది అందుకని సూర్యనారాయణ రెడ్డి తో కాంప్రమైజ్ చేసుకోమని చెప్పారన్నారు.

ఈ విషయంలో మంత్రి నారా లోకేష్ ని జూన్ నెలలో కలిశామని, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుని కలవమన్నారని, ఎమ్మెల్యేని కలిస్తే, రామవరప్పాడు తెలుగుదేశం నాయకులు కలవమని చెప్పారని, తెలుగుదేశం నాయకులను కూడా కలిశామని వారు షెడ్డును కూల్చేటప్పుడు కబురు పెట్టండని చెప్పారన్నారు. ఈ మహిళ మండలి సంబంధించిన షెడ్‌లో ఇప్పటివరకు 750 మంది మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాం అదనంగా మరో 300 మంది మహిళలకు శిక్షణ చేపడుతున్నామని దీని వలన మహిళలు అందరూ కూడా ఉపాధి అవకాశాలు కోల్పోతారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సతీమణి పేరుమీద ఈ ట్రస్ట్ నడుపుతున్నామని మహిళలందరూ కూడా మాకు సహాయం చేస్తారని తోడుగా నిలుస్తారని, మా షెడ్డును తొలగించాలంటే ప్రభుత్వం వారు మాకు ప్రత్యామ్నంగా ఎక్కడైనా స్థలం చూపించి షెడ్డు వేసి ఇవ్వాలని, అక్కడ ఉన్న మహిళలకు అన్ని విధాలుగా చేతివృత్తులలో ట్రైనింగ్ ఇచ్చి మేము సహాయ సహకారాలు ఈ ట్రస్ట్ నుండి అందిస్తున్నామని, అందుకు అనుగుణంగా మాకు న్యాయం చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ని కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలోశివరామ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీలోకి పెంటేలవారి గూడెం సర్పంచ్ చేరిక



వత్సవాయి,నవంబర్ 26, మేజర్ న్యూస్ : మండలంలో పెంటేలవారి గూడెం గ్రామ సర్పంచ్ వడ్డే పరమయ్య ఇటీవల కాలంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భాను సమక్షంలో జనసేన పార్టీలో చేరిన విషయం విధితమే. మంగళవారం జనసేన పార్టీకి వడ్డే పరమయ్య రాజీనామా చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్ని) ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నా ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పరమయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని, ఆ కారణంతోనే జనసేన పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ఇక నుంచి ప్రజా సమస్యల పట్ల పార్టీ ఆధ్వర్యంలో నియోజవర్గ నాయకులతో కలిసి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైయస్ఆర్ పార్టీ నాయకులు పెంటేల నరసింహారావు, పర్వగాని కరుణాకర్, బాలు రమేష్, తూనం ఉపేంద్ర, మండి రామారావు, మండి నాగరాజు, వడ్డే హరీష్, పొన్నం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశాని కలసిన ఎమ్మెల్యే



జి.కొండూరు మేజర్ న్యూస్: ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జి.లక్ష్మీశా ఐ.ఏ.ఎస్‌ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం విజయవాడలోని కలెక్టర్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జిల్లాను ప్రగతిపథంలో నిలిపే క్రమంలో తమవంతు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా మైలవరం నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఐలూరులో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం



పామర్రు నవంబర్ 26 మేజర్ న్యూస్: తోట్లవల్లూరు మండలం ఐలూరులోని శివాలయంలో మంగళవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమములో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, చోరగుడి గ్రామ పార్టీ అధ్యక్షులు నున్న ప్రసాద్, జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలను అందించడంలో ఎస్ బి ఐ ముందంజ

### ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ వి నవీన్ బాబు




నందిగామ నవంబర్ 26, మేజర్ న్యూస్ : ఖాతాదారులకు ఉత్తమమైన సేవలను అందించడంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పుడు ముందంజలో ఉంటుందని రీజనల్ మేనేజర్ వి నవీన్ బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్లాత్ మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో నందిగామ మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో టౌన్ హాల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్ఎం వి నవీన్ బాబు మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు ద్వారా తమ ఖాతాదారులకు ముద్ర లోన్లు.. ఎలాంటి సెక్యూరిటీ లేకుండా 10 లక్షల నుండి రెండు కోట్ల వరకు స్వయం సిద్దా లోన్లు,బిజినెస్ లోన్స్ పెన్షనర్స్ పెన్షన్ హౌసింగ్ లోన్లు కారులోన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సమావేశంలో ఏర్పాటు బ్యాంకింగ్ రంగంలో వచ్చిన మార్పులను వివరిస్తూ, అదేవిధంగా జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలను ఎలా ఎదుర్కోవాలో వివరంగా సమావేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్‌లో వీడియోలు ద్వారా వివరించారు. మెయిన్ బ్రాంచ్ మేనేజర్ వై సి హెచ్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఎం ఆపరేషన్స్ మనోజ్ కుమార్, ఆర్ఏసిసి చీఫ్ మేనేజర్ డి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏచూరి రాము, పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు గుప్తా,మాజీ జిల్లా పరిషత్ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు కేతేపల్లి సత్యబాబు ఖాతాదారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 24వ కార్తీక అన్న సమారాధన కార్యక్రమం



జి.కొండూరు మేజర్ న్యూస్ : జి. కొండూరు గ్రామములో కార్తీక మాసం సందర్భంగా వేములకొండ సాంబశివరావు అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి మాజీ మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులు,గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణముల డీలర్ల కొరకు నోటిఫికేషన్

**రెడ్డిగూడెం, నవంబర్ 26,మేజర్ న్యూస్:** మండలంలోని (శ్రీరాంపురం,( ఎస్సీ కులము), ముచ్చినపల్లి (ఎస్సీ కులము), రాఘవపురం,( బిసి- ఏ కులము), గ్రామాలలో చౌక ధరల దుకాణంలో కొరకు నోటిఫికేషన్ జారీ చేయడమైనదని తహసిల్దార్ జె.సుశీల దేవి తెలిపారు. ఈ దుకాణముల కొరకు దరఖాస్తు చేయదలచిన వారు డిసెంబర్ 5వ తారీఖు 2024, గురువారం సాయంత్రం 5 గంటల లోపు తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయమునకు నిర్దేశించిన నమూనా ఫారంలో తో కార్యాలయ పని వేళలలో స్వయంగా లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపవలెను. దరఖాస్తుదారులు ఈ క్రింది నిబంధనలను దృష్టిలో ఉంచుకొని తమ దరఖాస్తులను పంపవలెను. దరఖాస్తు దారు డిసెంబర్ 1 తారీకు 2024, నాటికి 18 సంవత్సరాలు పైబడి 40 సంవత్సరాలు లోపు వయసు కలవారై ఉండవలెను. దరఖాస్తుదారు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండవలెను. దరఖాస్తుదారుడు ఏ గ్రామ లేదా పట్టణ దుకాణమునకు దరఖాస్తు చేసుకొను చున్నాడో అదే గ్రామపంచాయతీ నివాసి అయి ఉండవలెను. దరఖాస్తుదారుడు ఎటువంటి సివిల్ లేదా క్రిమినల్ కేసులు నమోదు కాబడి ఉండరాదు, ఏ విధమైన శిక్ష పొంది ఉండరాదు. దరఖాస్తుదారులకు ఏ విధమైన ఇతర వ్యాపారములతో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధములు ఉండరాదు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా వివిధ రకములైన ఉపాధి పొందిన వారు చౌక ధరల దుకాణా దారుల నియామకమునకు అర్హులు కారు. నిరుద్యోగ మహిళలు, రిజిస్టర్ కాబడిన గ్రామీణ మహిళలు, శిశువుల అభివృద్ధి పథకము, డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలుగాని, రిజిస్టర్ కాబడిన మహిళలు సభ్యులుగా కలిగిన మహిళ వినియోగదారుల స్వచ్ఛంద సంస్థలకు చెందిన వారు, మహిళల పొదుపు లక్ష్మీ పథకమునకు చెందిన మహిళలు గాని,మహిళలచే నిర్వహించబడుతున్న సహకార సంఘమునకు చెందిన మహిళలు కానీ దరఖాస్తు చేసుకోవచ్చును. అట్టివారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వబడును. అభ్యర్థులు తమ విద్యార్హతలు, వయసు, కులము, నివాసము, ఆదాయము, మొదలగు వివరములు సంబంధించిన పత్రములు అర్జీతోపాటు జత పరచవలెను. నిరుద్యోగిగా ఉన్నట్లు జతపరచవలెను అర్జీతోపాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను జత పరచవలెను, వారి యొక్క సెల్ నెంబర్ ను అర్జీపై రాయవలెను. డిసెంబర్ 5 తారీకు 2024, లోపు అర్జీలు దాఖలు చేసిన అభ్యర్థులకు 10



డిసెంబర్ 2024,న జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల తిరువూరులో రాత పరీక్ష ఉదయం 10:30 గంటలకు నిర్వహించబడును. రాత పరీక్షలో ఎక్కువ మార్కులు వచ్చిన 5 గురు అభ్యర్థులను ప్రకటించబడును. ఈ ఐదుగురు అభ్యర్థులు డిసెంబర్ 12 తారీకు 2024, తేదీన ఉదయం 11 గంటలకు రెవెన్యూ డివిజనల్ అధికారి, తిరువూరు వారి కార్యాలయములో ఇంటర్వ్యూకు హాజరు కావలెను. ఇంటర్వ్యూకి హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని తహసీల్దార్ తెలిపారు.



## రైతులు వాతావరణాన్ని అనుసరించాలి

**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం ఘంటసాల మండలం లోని పలు గ్రామాలలో పుచ్చగడ్డ, దేవరకోట, ఘంటసాలలో వరి పొలాలను క్షేత్ర సందర్శన చేసారు. కె.వి.కె సమన్వయకర్త డా. డి. సుధారాణి మాట్లాడుతూ వరి కోత సమయంలో తీసుకోవలసిన సాంకేతిక పరమైన సూచనలను రైతులకు వివరించారు. రైతులు వాతావరణాన్ని అనుసరిస్తూ వరి కోతలు మొదలు పెట్టుకోవాలని సూచించారు. అలాగే వడ్లు గింజల తేమను పరిశీలించారు. వడ్లను బాగా ఎండ బెట్టుకొని, తేమను తగ్గించుకొని వడ్లను మిల్లుకి తరలించుకోవాలని రైతులకు సూచనలు ఇచ్చారు. ఇందులో భాగంగా సస్య రక్షణ శాస్త్రవేత్త డా. కె. రేవతి, సస్యపోషణ శాస్త్రవేత్త డా. యం. వెంకట లక్ష్మి రైతులు పాల్గొన్నారు.

## అధికారులతో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సమీక్ష



**నందిగామ, నవంబర్ 26,మేజర్ న్యూస్ :** నందిగామ పట్టణం లోని కాకాని నగర్ రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు మంగళవారం రహదారులు, భవనాల శాఖ అధికారులతో సమావేశమై సమీక్ష సమావేశం ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రోడ్లు పూర్తిగా పాడైపోయాయని తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఇటీవల గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చందర్లపాడు టు పొక్కునూరు గ్రామ మరమ్మత్తు పనులను శరవేగంగా పూర్తి చేశామని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ నియోజకవర్గంలో చిన్నభిన్నంగా ఉన్న రోడ్లను గుర్తించి వాటి ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**జగ్గయ్యపేట,నవంబర్ 26, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రేషన్ డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్ సంఘానికి నూతనంగా ఎన్నికైన నాయకులకు ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ వేదికకు అధ్యక్షుడిగా ఎన్నికైన ముత్యాల శేషు, ప్రధాన కార్యదర్శి టి రవిచంద్ర రెడ్డి, కోశాధికారి బుంగ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివప్రసాద్, ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు ఉదయశ్వరరావు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు జాయింట్ సెక్రటరీలు సోమవారం సామినేని ఉదయభానుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీలర్ సంఘ నాయకులు ముత్యాల శేషు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్ల ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల రాష్ట్ర



డీలర్లు అందరూ కలిసి అన్ని సంఘాల సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి మూడు కోట్ల 20 లక్షల రూపాయలు ఇచ్చామని చెప్పారు. అనంతరం సామినేని ఉదయభాను మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్లు చాలా కీలకమైన పాత్ర పోషిస్తారని వారి పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో పౌరసరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండు నెలల నుంచి రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులు దరికీ కంది పప్పు, పంచదార కూడా సరఫరా చేస్తున్నారని వాటిని సమర్థంగా ప్రజలకు అందేలాగా డీలర్లందరూ కృషి చేయాలని ఆయన సూచించారు. బిసామినేని ఉదయభాను ని కలిసిన వారిలో గుంటూరు, బాపట్ల, ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విజయనగ రం, శ్రీకాకుళం, మన్యం, కృష్ణ, ఎన్టీఆర్ తదితర జిల్లాల నాయకులు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన సీపీ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** ది.26.11,1949న మన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు రూపొందించిన రాజ్యాంగమును శాసనంగా ఆమోదించిన సందర్భంగా మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం నవంబర్ 26న 'రాజ్యాంగ దినోత్సవం' గా జరుపుచున్నది. దీనిలో భాగంగా భారత రాజ్యాంగాన్ని ప్రజా భాగస్వామ్యంగా స్వీకరించి, గౌరవించడం, రాజ్యాంగ వ్యవస్థాపక పితామహులు దేశానికి అందించిన మహోన్నత సేవలను గౌరవించి, గుర్తించడం, మన నిబద్ధతను పునరుద్ఘాటించే రాజ్యాంగ ప్రవేశిక పఠనం, దాని భావజాలాన్ని కొనసాగించడం ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యం అని తెలియజేస్తూ ఎస్.వి.రాజ శేఖర బాబు, క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డి బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కమీషనర్ ఆదేశాల మేరకు ఇన్ చార్జ్ డి.సి.పి. అడ్మిన్ కృష్ణ మూర్తి నాయుడు సి.పి.ఓ. అధికారులు, పోలీస్ అధి కారులు, సిబ్బంది, సి.పి.ఓ. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఆర్.బి., సి.పి.ఓ. అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే.ప్రగడ కోటయ్య ఆశయాలు నెరవేర్చాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** చేనేత పితామహుడు, ప్రజాబంధు కీ.శే.ప్రగడ కోటయ్య 29 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర పద్మశాలి సంఘ కో–కన్వీనర్ అంది జగదీష్ గ్రామపంచాయతీ వద్ద గల కీ.శే.ప్రగడ కోటయ్య విగ్రహానికి అందే జగదీష్ గ్రామ పద్మశాలి నాయకుల సమక్షంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య ఆశయాలను పాటిస్తూ, మన కులవృత్తిని కాపాడుకుంటూ, కులవృత్తిలోని నైపుణ్యాన్ని పెంచుకుని చేనేత వృత్తిని కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనమీద వున్నదని కోరారు. ఈ కార్యక్రమంలో ఘంటశాల గ్రామ పద్మశాలి నాయకులు పుదతా చిత్తరంజన్ సాయి, అక్కల లీలాప్రసాద్, మురుగుడు నాంచారయ్య, జంజనం శివరామకృష్ణ, జంజనం రామకృష్ణ, బందారు నాగేశ్వరరావు, నందం వెంకటేశ్వరరావు, చిన్నం ప్రసాద్, పోలన వాసు, జంధ్యం వీరాస్వామి, పంచల వీరకృష్ణ, శీలం నాగమల్లేశ్వరరావు, జంజనం వెంకట నారాయణ, కేతన రామకృష్ణ, తిరందాసు రాము, జంధ్యం పద్మ తదితరులు పాల్గొని కీ.శే.ప్రగడ కోటయ్యకి ఘనంగా నివాళులర్పించారు.

## సబ్ కలెక్టర్‌ని కలిసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు

**గొల్లపూడిలోని రైతుల సమస్యలపై విజ్ఞప్తి**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ సబ్ కలెక్టర్ కావూరి చైతన్యని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గొల్లపూడి గ్రామానికి చెందిన రైతులతో కల్సి సబ్ కలెక్టర్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రైతులకు సంబంధించిన పలు సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులతో పాటు గొల్లపూడి చెందిన రైతులు సోదరులు పాల్గొన్నారు.

## యువత రాజ్యాంగ హక్కులను కాపాడాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సూరపనేని వారి పాలెంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో 75 వ రాజ్యాంగ దినో త్సవ వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మా ర్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కొడాలి దేవిడ్ రాజు మాట్లాడుతూ.. నేటి యువత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు , ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక విధులను పాటించి, మంచి నడవడికను కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జ్ఞానాన్ని సంపాదించేందుకు కృషి చేసే వారికి ఆకాశమే హద్దు





శ్రీ చైతన్యలో నాసా కిట్స్ బహూకరణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి



**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా)లో ఎంపికయిన విద్యార్థులను అభినందన, నాసా సంస్థ గురించి అవగాహన, నాసా కిట్స్ బహూకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి మాట్లాడుతూ జ్ఞానము ఆశ్రయించి, జ్ఞానాన్ని సంపాదించడానికి కృషి చేసిన వారికి ఆకాశమే హద్దని అన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వం నాసా సంస్థ ద్వారా శాస్త్ర సాంకేతికతను అభివృద్ధి చేయడంతో, విమానాలకు సంబంధించిన యూఎస్ సైన్స్, 1957లో సోవియట్ ఉపగ్రహ స్పుత్నిక్ ప్రయోగంతో అంతరిక్ష యుగం ప్రారంభమైందని, ఏరోనాటిక్స్ అభివృద్ధి చేయడం కోసం ఆధునిక పరిశోధనలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి విద్యార్థిలో ఒక శాస్త్రవేత్త దాగి ఉన్నారని, వారిలోని విజ్ఞానాన్ని వెలికి తీయడమే ప్రధాన ధ్యేయంగా కొనసాగుతున్న విద్యాసంస్థ శ్రీ చైతన్య అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథిగా విచ్చేసిన ఎస్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్. డిగ్రీ కాలేజి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ డా.జె నాగేశ్వరరావు మాట్లాడుతూ మానవాళి మనుగడ ప్రయోజనం కోసం ఆవిష్కరణలు, కమ్యూనికేషన్, న్యాచురల్, శాటిలైట్, ఆర్టిఫిషియల్ శాటిలైట్, స్పేస్ రేడియేషన్, విక్రమ్ సారాబాయి, సతీష్ దావన్ అంతరిక్ష కేంద్రాల రాకెట్ల ప్రయోగవిధానం శాస్త్రవేత్తలు, సైన్స్ నాసా ప్రాధాన్యాన్ని తెలియజేశారు. నాసా ప్రాజెక్ట్స్ పాల్గొంటున్న విద్యార్థులకు నాసా కిట్స్ బహుకరించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం. యం.మురళి కృష్ణ, ఆర్.ఐ.జె. రాజేష్ బాబు, అకడమిక్ డీన్ కె. రాము, ఉపాధ్యాయులు పాల్గొని నాసా ఆవశ్యకతను తెలియజేసి, విద్యార్థులను అభినందించారు.

# మాస్టర్ ఓరేటర్ గా ప్రతిభ కనబర్చిన నారాయణ విద్యార్థులు











**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థానిక పటమట హైస్కూల్ రోడ్డులోని నారాయణ ఇ.ఎం.స్కూల్లో మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ ను మంగళవారం క్లస్టర్ లెవెల్లో నిర్వహించారు. ఈ పోటీలో నారాయణ ఇ.ఎం. స్కూల్ విద్యార్థులు మాస్టర్ ఓరేటర్లో పాల్గొని వేదికపై వారి ప్రతిభ తమ నైపుణ్యత్వాన్ని, భాషా పరిజ్ఞానాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఆంగ్లంలో అనర్ఘళంగా ప్రసంగించి అవురా!!! అనిపించారు. మరికొంత మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం మురళీ కిషోర్ హాజరై విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులలో, భావ వ్యక్తీకరణ, వ్యక్తిత్వవికాసం పెంచాలనే ఆలోచనలతో నారాయణ సంస్థ ఈ తరహా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ ఫాతిమా జహుర్, వైస్ ప్రిన్సిపాల్ శివపార్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్దులమ్మ తల్లి గుడి ప్రాంగణాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి





**కంచికచర్ల నవంబర్ 26 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల మద్దులమ్మ తల్లి గుడి ప్రాంగణాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు గత 150 సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలసిన ముద్దులమ్మ తల్లి దేవాలయం ప్రస్తుతం భక్తులు, పర్యాటకులతో కిటకిటలాడుతోంది. వర్షాభావ పరిస్థితులలో ఈ తల్లికి వరద పాశం పోస్తే వర్షం తప్పనిసరిగా కురుస్తుందని పూర్వం నుంచి వస్తున్న ఆచారం. ఈ ఆచారాన్ని గొట్టుముక్కల, పరిటాల, నరసింహారావు పాలెం తదితర గ్రామాల ప్రజలు నమ్మకంతో ఈ తల్లికి వరద పాశం పోస్తూ ఉంటారు. మద్దులమ్మ తల్లి గుడి పక్కగా అడవి లోపల నుండి లోయ దిగు వరకు ఎన్నో సోయగాలతో పెద్ద జలపాతం జాలువారుతుంది. ఈ జలపాతం ప్రత్యేకంగా జూలై నుండి జనవరి వరకు పూర్తిస్థాయిలో ఆ తర్వాత నెలలో పాక్షికంగా 365 రోజులు పారుతూనే ఉంటుంది. ఈ జలపాతం చూపరులకు ఎంతో ఆనందదాయకంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఉగ్రరూతలూగిస్తూ జాలువారుతూ ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఇటీవల విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాల నుండి మద్దులమ్మ తల్లి గుడి ప్రాంగణంలో ఎన్నో ఆకర్షణీయమైన షూటింగులు, షార్ట్ ఫిలింలు, యువతీ యువకుల విహారయాత్ర వీడియో కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నారు.ఒకవైపు పచ్చని అడవి మరోవైపు నిండుగా ప్రవహిస్తున్న జలపాతం మరోవైపు సరదా సంతోషాల కోసం వచ్చే ప్రజలు ఇంకోవైపు మద్దులమ్మ తల్లిని పూజించేందుకు నిత్యం వచ్చే భక్తుల సందడి ఈ పరిసర ప్రాంత వాతావరణాన్ని ఎంతో ఆహ్లాదకరంగా మారుస్తుంది.ఇలా మద్దులమ్మ తల్లి గుడి 365 రోజులు ప్రజలతో కలకలలాడుతూ ఉంటుంది. దీనిని ప్రభుత్వం గుర్తించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించి తగిన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు. గొట్టుముక్కల గ్రామ ప్రజలు ఇప్పటికే ఈ రహదారి మార్గానికి చందాలు వేసుకుని 20 లక్షల పైగా హెచ్చించి కొండ దిగువ నుండి మద్దులమ్మ తల్లి దేవాలయం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేశారు. గత సెప్టెంబర్ లో కురిసిన వర్షాలకు సిమెంట్ రోడ్డు అంచు నుండి లోయ వరకు మట్టి రోడ్డు కొట్టుకుపోయి గుంతలు పడ్డాయి. ఈ రహదారిని ప్రభుత్వం మరమ్మతులు చేసి పర్యాటకుల ఇబ్బందులు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రస్తుతం భక్తులతో, పర్యాటకులతో శోభిల్లుతూ పర్యాటక కేంద్రంగా,ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న మద్దులమ్మ తల్లి దేవాలయాన్ని, పరిసర ప్రాంగణాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేసి గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందని పర్యాటకులు కోరుతున్నారు.



## అంగరంగ వైభవంగా కార్తీక దశ సహస్ర దీపాలంకరణ మహోత్సవం

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** 21వ డివిజన్ కృష్ణలంక పోస్ట్ ఆఫీస్ రోడ్డు, కృష్ణా పుష్కర్ ఘాట్ (రామ్ లాల్ల మైదాన్)లో శ్రీ సీతారామ కళ్యాణ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవరకొండ సనత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో కార్తీక దశ సహస్ర దీపాలంకరణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కృష్ణాజిల్లా జడ్పిటిసి చైర్మన్ గద్దె అనురాధ తో కలిసి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు గద్దె అనురాధ, మండలి రాజేష్ దంపతులు బహుమతులు ప్రధానాం చేశారు. మండలి రాజేష్ మాట్లాడుతూ కార్తీక దశ సహస్ర దీపోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన దేవరకొండ సనత్ కుమార్ శర్మ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్థానికులు, నియోజకవర్గ ప్రజలు వందలాదిగా పాల్గొని విజయవంతం చేయడం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా సతీ సమేతంగా మండలి రాజేష్ దంపతులు, జనసేన పార్టీ పీఏసీ సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, వెంకటరమణ దంపతులు, కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నంద కిషోర్ సేవలు అమోఘం

**ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు**





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఒక వైపు సాఫ్ట్ వేర్ ఉద్యోగం, మరోవైపు ఆధ్యాత్మిక సేవలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన అభయాంజనేయ స్వామి ఆలయం చైర్మన్ కునిశెట్టి నంద కిషోర్ సేవలను భక్తులు ఆదర్శంగా తీసుకోవాలని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్.ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో నంద కిషోర్ ను అభినందిస్తూ భక్తులు ఒక కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కార్తీక మాసం నెలరోజుల పాటు భక్తుల సహకారంతో ఉదయం, సాయంత్రం మల్లన్న స్వామికి ప్రసాదాలను వితరణ చేస్తున్నారు. కేటరింగ్ శివ అనువారు చలిని కూడా లెక్కచేయకుండా ప్రసాదాలను క్రమం తప్పకుండా సమయపాలన పాటిస్తూ అందచేయడం వారిలో వున్న పరమేశ్వరునిపై వున్న సేవాస్ఫూర్తికి నిదర్శనం అని ఎస్.ఎస్. ఆర్. అభినందించారు. ఆంజనేయ స్వామి ధర్మకర్త కునిశెట్టి నంద కిషోర్ మాట్లాడుతూ స్వామి వారి ప్రసాదాల నిమిత్తం ఇప్పటివరకు 1 లక్ష 26 వేల,నాలుగు వందల నాలుగు రూపాయలు భక్తులనుండి వశూలైందని చెప్పారు. ప్రసాద వితరణకు సహకారం అందించిన వారిని సత్కరిస్తామని కిషోర్ చెప్పారు. ఆయన పరమేశ్వరునికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనను సత్కరిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజేశ్వర్, వాసుదేవాచార్యులు గోవర్ధన్ శర్మ, శంకర మల్లిఖార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999